

పచ్చదనాన్ని పెంపొందించాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

బహిరంగ ప్రదేశాల్లో 2047 కల్లా 50 శాతం పచ్చదనం పెంపొందించాలని జిల్లా అటవీ శాఖ అధికారి ఎన్.రామచంద్రరావు పిలుపునిచ్చారు. డిఎఫ్ఒగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన కోరంగి బయోడైవర్సిటీ కేంద్రంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. వన్యప్రాణి వారోత్సవాలపై మాట్లాడారు. అధికారులు, సిబ్బంది సంక్షేమంతో పాటు వన్యప్రాణి సంరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వన్యప్రాణులను వేటాడిన, వాటి జీవనానికి విఘాతం కలిగించినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం వన్యప్రాణి వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. రేంజర్లు వరప్రసాద్, దీప్తి, పద్మజ, దుర్గారాంప్రసాద్, ఎఫ్ఎస్ఒ, ఎఫ్‌బిఒలు సిబ్బంది పాల్గొన్నారు.

కొలువుదీరని నగర పాలిక..

- కానరాని మున్సిపల్ కౌన్సిల్ ఎన్నిక
- మూడేళ్లవుతున్నా పట్టని ప్రభుత్వం
- ప్రత్యేకాధికారి పాలనలో సమస్యలు



ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

మూడు నెలల ముందుగానే స్థానిక సంస్థలు ఎన్నికలు జరిపేస్తారంటూ ఒక పక్క ప్రచారం సాగుతోంది. దీనిలో భాగంగా పంచాయతీలు, పరిషత్ సహా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికలు కూడా జరిపేస్తారేమో అన్నట్టు ప్రజలు భావిస్తున్నారు.

మూడేళ్ల క్రితం ముగిసిన కౌన్సిల్

కాకినాడ స్మార్ట్ సిటీలో దాదాపు 5 లక్షల జనాభా ఉంది. 2017లో నగర పాలక సంస్థ ఎన్నికలు జరిగాయి. జనరల్‌కు కేటాయించిన మేయర్ పీఠంతో పాటు అత్యధిక స్థానాలను టిడిపి దక్కించుకుంది. 48 డివిజన్లు ఉండగా టిడిపి 32, వైసిపి 10, బిజెపి 3, ఇండిపెండెంట్ స్థానాల్లో ముగ్గురు గెలిచారు. ఎక్స్‌అఫీషియో సభ్యులుగా అప్పట్లో కాకినాడ సిటీ, రూరల్ ఎంఎల్ఎలు డి.చంద్రశేఖరరెడ్డి, కురసాల కన్నబాబుతో పాటు, ఎంపీ వంగా గీత ఉన్నారు. నాలుగేళ్ల అనంతరం 2021 అక్టోబరు 5న మేయర్ సుంకర పావని, ఒకటో డిప్యూటీ మేయర్ కాలా సత్తిబాబుపై కొందరు కార్పొరేటర్లు అధికార పార్టీ నేత ఒత్తిడితో అవిశ్వాస తీర్మానం పెట్టారు. టిడిపి మేయర్ సుంకర పావనిని పీఠం నుంచి దించి వైసిపి అనుకూల అభ్యర్థి సుంకర శివప్రసన్నను మేయర్‌గా, చోడిపిల్లి ప్రసాద్‌ను డిప్యూటీ మేయర్‌గా ఎన్నుకున్నారు. ఐదేళ్ల పూర్తి కావడంతో కౌన్సిల్ పదవీకాలం 2022 సెప్టెంబరు 15తో ముగిసింది. అప్పటి నుంచి జిల్లా కలెక్టర్ ప్రత్యేకాధికారి పాలన కొనసాగుతోంది. మూడేళ్లు పూర్తవుతున్నా కార్పొరేషన్ ఎన్నికల విషయంలో కదలిక లేదు.

ఎన్నో సమస్యలు

సకాలంలో ఎన్నికలు జరగకపోవడంతో నగర పాలక సంస్థలో ప్రస్తుతం అనేక సమస్యలు తాండవిస్తున్నాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి దీంతో అభివృద్ధి పూర్తిగా కుంటు పడుతోంది. నగర ప్రజల అభిప్రాయాలకు తావు లేకుండా అధికార పార్టీ చెప్పినట్టు యంత్రాంగం సాగుతోంది. దీంతో పలు ప్రజా ప్రయోజన పనులు పక్కకు పోతున్నాయనే విమర్శలు ఉన్నాయి. నగరంలో పలు చోట్ల పారిశుధ్యం అధ్వానంగా దర్శనమిస్తోంది. శానిటేషన్ సక్రమంగా జరక్క ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధికారులు పెద్దగా పట్టించుకోని పరిస్థితి. కార్పొరేషన్‌లో కార్పొరేటర్లు ఉంటే ఇటువంటి సమస్యలు తక్షణం పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుంది. గత వైసిపి పాలనలో సాధారణ నిధులను ఇతర ప్రభుత్వ శాఖల పనులకు ధారాళంగా ఖర్చు చేయడం, అవసరం లేని చోట్ల బాగున్న రోడ్లపై రోడ్లు వేసి నిధులు దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు వినిపించాయి. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతోంది. ఏటా మాదిరిగా ఈ ఏడాది కూడా పలుమార్లు కురిసిన వర్షాలకు 10 డివిజన్ వరకూ పూర్తిగా ముంపులోనే ఉంటున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అటు ప్రభుత్వం గానీ, ఇటు యంత్రాంగం గానీ చూపలేక పోతుంది.

విలీనమయ్యేనా..?

నగరాన్ని ఆనుకొని ఉన్న ఇంద్రపాలెం, రమణయ్యపేట, చీడిగ, తూరంగి, వలసపాకలు, వాకలపూడి పంచాయతీల విలీనం సమస్య కొలిక్కి రాలేదు. దీంతో ఎన్నికల నిర్వహణకు పలు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. పుష్కర కాలం అంటే 12 ఏళ్ల గడిచినా 6 గ్రామాల విలీనం అతీగతి లేదు. దీంతో ఆయా ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2022 సెప్టెంబర్ 17 వరకూ పాలనలో వున్న కౌన్సిల్ విలీన గ్రామాల దస్త్రాలను వెనక్కి తెచ్చే ప్రయత్నం చేయలేదు. విలీనం చేస్తే పాలక వర్గం రద్దు చేయాల్సి ఉంటుంది కనుక నగర విస్తరణ జోలికి గత కౌన్సిల్ పోలేదు. కార్పొరేషన్ స్థాయి అంటే 50 డివిజన్లు ఉండాలి. 2017 ఎన్నికల్లో కోర్టు స్టే కారణంగా 48కి మాత్రమే ఎన్నికలు పూర్తి చేశారు. రెండు గ్రామాల సమస్య చిక్కుముడి వీడాలంటే విలీనం జరిగిన ఆరు గ్రామాల దస్త్రాలు వెనక్కి తెచ్చే ప్రక్రియకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలి. తద్వారా కోర్టు కేసులు వీడి 8 గ్రామాలు నగరంలో కలుపుకుని 5 నుంచి 8 వేల ఓట్ల విభజనతో నూతన డివిజన్లు ఏర్పాటై ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉంటుంది.



తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి

2005లో కాకినాడ పురపాలక సంఘం కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందింది. ఈ 20 ఏళ్లలో 10 ఏళ్లు మాత్రమే పాలకవర్గం కొలువు దీరింది. గతంలో ఏడేళ్ల పాటు ఎన్నికలు లేకుండా ప్రత్యేకాధికారి పాలన సాగింది. హైకోర్టు ఉత్తర్వులతో 2017లో ఎన్నికలు జరిగాయి. పాలకవర్గం లేక కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. 74వ రాజ్యాంగ సవరణ ఇక్కడ అమలు కావడం లేదు. దీంతో ప్రజా సమస్యలు కూడా పూర్తిస్థాయిలో పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎన్నికలు నిర్వహించి ప్రజా పాలన కొనసాగించాలి.

- పలివెల వీరబాబు, సిపిఎం నగర కన్వీనర్.

జిఎస్‌టి ప్రయోజనాలపై అవగాహన

ప్రభుత్వం తగ్గించిన జిఎస్‌టి వల్ల లాభాలపై శుక్రవారం పలుచోట్ల అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ జిఎస్‌టి లాభాల గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించాలని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి కోరారు. కలెక్టరేట్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వినియోగించే పనిముట్లు, యంత్రాల ప్రదర్శనను ఎంపీలు సానా సతీష్ బాబు, తంగెళ్ల శ్రీనివాస్, ఎంఎల్‌ఎసిలు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ, ఎంఎల్ఎలు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం నానాజీ, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, జెసి రాహుల్ మీనా, జిఎస్‌టి జాయింట్ కమిషనర్ శ్రీలతతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. జిఎస్‌టి డిసి తోట లలిత, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్ పాల్గొన్నారు.

తాళ్లరేవు పత్తిగొందిలో వ్యవసాయ అధికారి ప్రశాంతి ఆధ్వర్యాన పవర్ టిల్లర్స్‌తో ర్యాలీ నిర్వహించారు.

జగ్గంపేట జిఎస్‌టి తగ్గింపుతో రైతులకు నేరుగా లాభం చేకూరిందని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు కార్యాలయం వద్ద ఆయన ర్యాలీని ప్రారంభించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడపా భరత్, ఎంపిపి అత్తులూరి నాగబాబు, కొత్త కొండబాబు, టిడిపి నాయకులు జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పైడిపాల సూరిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, ఎడిఎ శ్రీనివాస్, ఎంపిడిఒ ఎవిఎస్.చంద్రశేఖర్, తహశీల్దార్ జెవిఆర్.రమేష్, వ్యవసాయధికారి నరసింహం, ఉద్యాన అధికారి శ్రీవల్లి పాల్గొన్నారు.



కాకినాడలో రైతుల ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, ఎంఎల్ఎలు



ఎంఎల్ఎ చినరాజప్పను కలిసిన ట్రస్ట్ బోర్డ్ కమిటీ సభ్యులు

భీమేశ్వరాలయ ఛైర్మన్‌గా జగదీష్‌మోహన్

ప్రజాశక్తి - సామర్లకోట

కుమారరామ భీమేశ్వర స్వామి ఆలయం కొత్త ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో ఘనంగా చేపట్టారు. తొలుత సభ్యులుగా కంటే జగదీష్‌మోహన్ (బాబు), చీమలకొండ వీరభద్ర ప్రసాద్, తాతపూడి సత్య అరుణ్ వంశీ, గొల్తి సత్యనారాయణ, తాతపూడి పవన్ కుమార్, అలోక్ చంద్ర జైన్, కంచర్ల సుష్మా మోహిని, కొండపల్లి సత్యవాణి, మందపల్లి భాను వెంకట పద్మ, బాడి లక్ష్మి, గోనిపాటి బుల్లమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఎక్స్‌అఫిసియో సభ్యునిగా సన్నిధి రాజు వెంకటరమణ పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఇఒ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో జరిగిన ఛైర్మన్ ఎన్నికలో కొండపల్లి సత్యవాణి, గోల్తి సత్యనారాయణలు కంటే జగదీశ్ మోహన్‌ను అభ్యర్థిగా ప్రతిపాదించగా, తాతపూడి సత్య అరుణ్ వంశీ తదితర సభ్యులు మద్దతు తెలిపారు. దీంతో కంటే జగదీశ్ మోహన్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిసిసి ఛైర్మన్ తుమ్మల బాబు, కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోలి దొరబాబు కార్యవర్గాన్ని సన్మానించారు. అనంతరం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పను వారు కలిశారు.

వాన కురిస్తే అవస్థలే..

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మండలంలో ఒమ్మంగి మెయిన్ రోడ్డు అధ్వానంగా మారింది. భారీ గుంతలతో వర్షం పడితే చెరువును తలపిస్తోంది. భారీ గుంతలు కనిపించకపోవడంతో రాకపోకలు సాగించేందుకు వాహనచోదకులు నరకాన్ని చవి చూస్తున్నారు. ఈ రహదారిపై వర్షం పడితే నీరు చెరువుని తలపిస్తోంది. దీంతో ద్విచక్ర వాహనదారులు కార్లు, ఆటోల్లో వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంపై వాహనదారులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై ఎంతోమంది నిత్యం ప్రయాణం చేస్తుంటారు. పలువరు ప్రమాదాలకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోతున్నారు. భారీ గుంతల పడి చెరువులా దర్శనమిస్తున్న రహదారి బస్టాండ్‌కు దగ్గరగా ఉండడంతో నిత్యం ప్రజలు బస్ కోసం వేచి ఉండే ప్రజలు రహదారిపై నీరు నిల్వ అనారోగ్యాలకు గురవుతున్నారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.





దాతలను సత్కరిస్తున్న శ్రీనివాస్ తదితరులు

రక్తదాతలకు సత్కారం

ప్రజాశక్తి - పెద్దాపురం

రక్తదానం ప్రాణదానంతో సమానమని శ్రీలలిత ఇండస్ట్రీస్ అధినేత మట్టే శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా స్థానిక రోటరీ క్లబ్‌లో సుమారు 30 మంది రక్తదాతలకు గురువారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధి శ్రీ లలిత ఇండస్ట్రీ అధినేత మట్టే శ్రీనివాస్ రక్తదానం విశిష్టతను వివరించారు. దేవత రాజేష్, చక్కా మణికంఠ, గ్రంధి రాజేష్, అద్దేపల్లి సీతారాంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు జివిఎస్.వెంకటేశ్వరరావు, చౌదరి, తోలాపి, గంగాధరుడు, సుధాకర్, కాశి, ప్రసాద్, సోమరాజు పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామి ఆలయంలో అన్నదానం నిమిత్తం అదే గ్రామానికి చెందిన మొయిళ్ల కొండబాబు, వెంకట సత్యవేణి దంపతులు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ ఇఒ వడ్డి శ్రీనివాసరావుకు అందజేశారు. స్వామి వారి దర్శనం అనంతరం వారికి ఇఒ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బొడ్డు సత్యనారాయణ సేవలు విస్తరించాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న బొడ్డు సత్యనారాయణ సేవలు మరింత విస్తరించాలని పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ఎంఎల్ఎలు దాట్ల సుబ్బరాజు, వనమాడి వెంకటేశ్వరరావు, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు అన్నారు. కోరంగి వై.జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన బొడ్డు సత్యనారాయణ కళ్యాణ మండపాన్ని వారు ప్రారంభించారు. అన్ని సౌకర్యాలతో కల్యాణ మండపం నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవడం ఆనందదాయకమన్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు నడింపల్లి వినోద్, పొన్నాడ పేరయ్య రాజు, కట్ట ఆదినారాయణ, ధూళిపూడి బాబీ సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. మాజీ ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్, కుడుపూడి శివన్నారాయణ, పులుసు జనార్ధనరావు, కర్రి చిట్టి బాబు, తిరుమాని బాపూజీ, బర్రె బుజ్జిబాబు, వైదాడి నూకరాజు, అద్దంకి వెంకన్న బాబు, కొపనాతి దత్తాత్రేయ వర్మ, నాగరాజు, ధూళిపూడి నాగేంద్రప్రసాద్, వాడ్రేవు వీరబాబు, పొన్నమండ రామలక్ష్మి, టేకుమూడి లక్ష్మణరావు, టేకుమూడి ఈశ్వరరావు పాల్గొన్నారు.



కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న మల్లాడి కృష్ణారావు



విజేతలైన విద్యార్థులతో లైబ్రరీ సిబ్బంది

పుస్తక పఠనంతోనే విజ్ఞానం

ప్రజాశక్తి-కాకినాడ

పాఠశాల విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవడం ద్వారానే విజ్ఞానవంతులు అవుతారని కాకినాడ, జగన్నాథపురం శాఖాగ్రంథాలయ లైబ్రేరియన్ అంబటి వెంకట నారాయణ అన్నారు. కాకినాడ కుళాయి చెరువు పార్క్‌లోని గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో శుక్రవారం విజయదశమి సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో గెలుపొందిన వారికి ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయంలోని దినపత్రికలు, ఇతర సాహిత్య పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానవంతులు కాగలరని లైబ్రేరియన్ చెప్పారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్ ద్వారా విన్న, చూసిన దానికన్నా పుస్తకాలు చదువుకోవడం ద్వారా విజ్ఞానవంతులు కాగలరని తెలిపారు. డ్రాయింగ్ ఉపాధ్యాయులు తాళ్లపూడి జయరాం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



టోర్నమెంట్‌కు ఎంపికైన ఆదిత్య కబడ్డీ జట్టు

కబడ్డీ టోర్నమెంట్‌కు ఆదిత్య జట్టు

ప్రజాశక్తి-గండేపల్లి


కర్ణాటకలోని రాణి చెన్నమ్మ యూనివర్సిటీ శనివారం నుంచి 7వ తేదీ వరకూ జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఆదిత్య యూనివర్సిటీ జట్టు పయనమై వెళ్లినట్టు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సౌత్ జోన్‌కి సెలెక్ట్ అయ్యి టోర్నమెంట్‌లో పాల్గొనే టీము అత్యుత్తమ స్థాయిలో ప్రతిభ కనబరిచి విజయంతో తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ.రమేష్, డీన్ డాక్టర్ డి.కిషోర్, డాక్టర్ ఎన్.రవి పాల్గొన్నారు.



బ్లూ ఓషన్ బయోటెక్ వద్ద గ్రామస్తుల ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం

జి.రాగంపేటలోని బ్లూ ఓషన్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద రాగంపేట ప్రజలు ధర్నా చేపట్టారు. బ్లూ ఓషన్ బయోటెక్ పరిశ్రమలో పని చేస్తున్న లొల్ల దుర్గమ్మ గత నెల 7న విధుల్లో ఉండగా ప్రమాదానికి గురైంది. నిర్లక్ష్య వైఖరితో ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ కారణంగా జరిగిన ప్రమాదంలో దుర్గమ్మ రెండు కాళ్లూ ప్రమాదానికి గురయ్యాయి. దీంతో ఫ్యాక్టరీ యాజమాన్యం ఆసుపత్రికి తీసుకెళ్లి ఆమెను చేర్పించి ఆపై కనీసం పట్టించుకోకపోవడం మానేశారని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె కష్టపడితేనే గాని కుటుంబం నెట్టుకెళ్లే పరిస్థితి లేదని, ఈ పరిస్థితిలో తను ఎటువంటి పని చేయలేని పరిస్థితిలో దినస్థితిలో ఉండటంతో గ్రామస్తులు పలువురు స్వచందంగా తరలివచ్చి భాధితురాలికి మద్దతుగా ధర్నా నిర్వహించారు. భాధితురాలి కుటుంబానికి న్యాయం చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో గ్రామ సర్పంచి శేఖర్ బాబు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శంకుస్థాపనలో పాల్గొన్న ఎంపీ ఉదయ శ్రీనివాస్

వృద్ధాశ్రమం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం

రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించి తలపెట్టిన ఓల్డేజ్ హోమ్‌తోపాటు పెద్దాపురంలో అభివృద్ధి కీలక దశకు చేరిందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. పి-4 కార్యక్రమంలో భాగంగా పెద్దాపురంలో నిర్మించబోయే వద్ధాశ్రమానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పాల్గొన్నారు. ఎంఎల్ఎ చినరాజప్ప మాట్లాడుతూ, ప్రభుత్వ భూమిలో దాతల సహకారంతో సుమారు రూ.4 కోట్ల వ్యయంతో అన్ని సౌకర్యాలతో కూడిన భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. నిరుపేద వృద్ధులకు ఆశ్రయం కల్పించే ఈ వద్ధాశ్రమం పరిరక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటవుతుందని, ఆ కమిటీకి ఆర్‌డిఒ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం నాయకులు రాజా సూరిబాబు రాజు, నిమ్మకాయల రంగనాగ్, ఆర్‌డిఒ కె.శ్రీరమణి, పారిశ్రామికవేత్తలు మట్టే సత్యప్రసాద్, మట్టే శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయానికి ఆభరణాల అందజేత

ప్రజాశక్తి-కిర్లంపూడి


కిర్లంపూడి మండలం చిల్లంగిలో ఉన్న అష్టలక్ష్మి సమేత లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి ప్రముఖ బిల్డర్ సంపర సుధాకర వినాయక్ వర్మ, వెంకటవేణి దంపతులు సుమారు రూ.10.40 లక్షల ఆభరణాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

రక్తదాత ప్రసాద్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి- తాళ్లరేవు

రక్తదానం చేయడంతో పాటు, పలు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్న పోలేకుర్రుకు చెందిన విఆర్ఎన్‌బి ప్రసాద్‌ను రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ స్టేట్ ఛైర్మన్ వైడి.రామారావు ఘనంగా సత్కరించారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఈ సత్కారం అందుకున్నట్లు ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

కార్టూ'నిజం'



మహాత్మా గాంధీకి ఘన నివాళి

మహాత్మా గాంధీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛ భారత్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని పలువురు పిలుపునిచ్చారు. శుక్రవారం పలుచోట్ల గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహానికి కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, జెసి రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషా, డిఆర్ఒ వెంకటరావు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా కాకినాడ కలెక్టరేట్‌లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ కలెక్టర్ వారిని ఘనంగా సత్కరించారు. గాంధీనగర్ సెంటర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గాంధీ 156వ జయంతి కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్.వర్మ, జిల్లా అధ్యక్షుడు కెఎంఎంఆర్ ప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి నివాళి అర్పించారు. జెవివి నాయకులు సిహెచ్. సతీష్, యు.సత్యనారాయణ, యుటిఎఫ్ నాయకులు సిహెచ్. వెంకటరమణ, సిఐటియు నేతలు మలకా వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, ఎం.హరనాధ్, పాలిక రాజేంద్ర ప్రసాద్, పలివెల వీరబాబు, కెఎంకె జ్యోతి, ఎం.భారతి, జోగా రాజు పాల్గొన్నారు.

పెద్దాపుర సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు జోస్యుల కృష్ణబాబు ఆధ్వర్యాన ఘనంగా నివాళి అర్పించారు. బళ్లమూడి సూర్యనారాయణ, ప్రజానాట్యమండలి నాయకులు కృష్ణ, వీర్రాజు, సత్యనారాయణ, సిఐటియు నాయకులు వడ్డి సత్యనారాయణ, క్రాంతి కుమార్, శ్రీనివాస్, సూరిబాబు, పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ అధ్యక్షులు కూనిరెడ్డి అరుణ, కార్యదర్శి రొంగల అరుణ్, అనూష, అంజలి, నాని, మణికంఠ, నరసింహ మూర్తి, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలు మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి రిటైర్డ్ ఎంఇఒ వెంకటచలపతిరావు జిల్లా సమతా కన్వీనర్ సిహెచ్‌యుఆర్ మంగతాయారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దాడి పద్మనాభం, ఏలేటి నాని బాబు, కొసిరెడ్డి రాజా, గుర్రాల ప్రసాద్, కర్రి కొండలరావు, కొసిరెడ్డి త్రిమూర్తులు పాల్గొన్నారు.

కరప మండల కార్యాలయంలో ఎంపిడిఒ సలాది శ్రీనివాస్, గురజనపల్లి హైస్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు గాంధీ, శాస్త్రి జయంతులను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు ఐ.ప్రసాదరావు, బండారు మురళి, పెనుగుదురు సొసైటీ అధ్యక్షుడు రెడ్డిపల్లి నారాయణరావు, తుమ్మలపల్లి మచ్చారావు, గంటా నానిబాబు, పంచాయతీ కార్యదర్శి జిసిహెచ్.శ్రీకాంత్, భోగిరెడ్డి గంగాధర్, వంశి, గుణ్ణం శ్రీనివాస్, బుంగ బాబి పాల్గొన్నారు.



కాకినాడలో నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు



కరపలో నివాళులర్పిస్తున్న అధికారులు

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - పెదవలి

మండలం నల్లాకులవారిపాలెం ముక్కామల సెంటర్ జాతీయ రహదారి యూటర్న్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. వీరు ఖండవల్లికి చెందిన వారిగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఖండవల్లి గ్రామానికి చెందిన కంతేటి పోసియ్య, స్నేహితులు బాతు వెంకటేశ్వరరావు, ఇంజేటి ఇస్సాకు ఈ నెల 2న బైకుపై ఖండవల్లి నుంచి తణుకు బయలు దేరారు. వీరు నల్లాకులవారిపాలెం సెంటర్ వద్ద యూటర్న్ తీసుకొంటుడగా రావులపాలెం వైపు నుంచి వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కంతేటి పోసియ్య (29), ఇంజేటి ఇస్సాకు (49) అక్కడికక్కడే మృతి చెందారు. బాతు వెంకటేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని స్థానికులు ఆసుత్రికి తరలించారు. మృతుడు పోసియ్య భార్య కనక దుర్గ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.వెకటేశ్వరరావు తెలిపారు.

యువకునిపై బీరు బాటిల్‌తో దాడి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామం పోలీస్ స్టేషన్ పరిధిలో గల చక్రి రెస్టారెంట్ వద్ద గురువారం రాత్రి ట్యాక్సీ డ్రైవర్ కొప్పుల మణిబాలరాజు అనే దళిత యువకుడిపై వెంకన్న అనే వ్యక్తి బీరు బాటిల్‌తో దాడి చేశాడు. ఈ దాడిలో బాలరాజు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తోట వెంకటచక్రధర్ నిర్వహిస్తున్న చక్రి రెస్టారెంట్లో వెంకన్న కొంతకాలం పని చేశాడు. అతని ప్రవర్తన బాగోలేకపోవడంతో ఇటీవల అతన్ని పని నుంచి తొలగించారు. దీంతో వెంకన్న మద్యం తాగి హోటల్ యజమాని చక్రిపై గొడవకు దిగాడు. అదే సమయంలో రెస్టారెంట్‌లో ఉన్న డ్రైవర్ మణి బాలరాజు వెంకన్నకు సర్ధిచెప్పే ప్రయత్నం చేశాడు. దీంతో ఆగ్రహానికి గురైన వెంకన్న బియ్యం పేటకు చెందిన తన ఇద్దరు స్నేహితులతో కలిసి బాలరాజుపై దాడి దిగారు. కింద పడేశారు. ఈ సమయంలో వెంకన్న బీరు బాటిల్‌ను పగులగొట్టి బాలరాజు కడుపులో పొడిచాడు. తీవ్రంగా గాయపడిన బాలరాజును స్థానికులు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్టు ద్రాక్షారామం ఎఎస్ఐ రమణారావు తెలిపారు. నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

యువకుని అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-తుని

పట్టణంలోని రైల్వే ఫ్లయ్ ఓవర్ కింద తుని నర్సీపట్నం బస్టాండ్ సమీపంలో యువకుడి మృత దేహం కలకలం రేపింది. ముఖంపై తీవ్ర గాయాలతో ముఖ కవళికలు గుర్తుపట్టలేనంతగా ఉన్న యువకుడి మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. తుని రూరల్ సిఐ చెన్నకేశవరావు హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతదేహం లభించిన తీరును బట్టి ఆత్మహత్యగా భావిస్తున్నారు. పట్టాల మధ్యలో రెండు బాగాలుగా ఉన్న పురుషుని మృత దేహాన్ని జిఆర్‌పి పోలీసులు శుక్రవారం గుర్తించారు. మతుని వయసు 40-45 ఉంటుందని రైల్వే పోలీసులు తెలిపారు.

చోరీ కేసు నమోదు

ప్రజాశక్తి - జగ్గంపేట

రామవరంలో ముమ్మిడివరపు బ్రహ్మాజీరావు ఇంట్లో చోరీ చోటు చేసుకున్నట్టు వచ్చిన ఫిర్యాదుపై శుక్రవారం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రఘునాథరావు తెలిపారు. గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి రూ.60 వేలు నగదు చోరీ చేశారని బాధితుడు ఫిర్యాదు చేసినట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

985 మంది ఆటోడ్రైవర్లకు లబ్ధి

ప్రజాశక్తి-గోపాలపురం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద నియోజకవర్గంలో 985 మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూరనుందని నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.భాగ్యవతి శుక్రవారం తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ రేఖపల్లి సుజాతతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోపాలపురంలో 333 మంది, దేవరపల్లి మండలంలో 393 మంది, నల్లజర్ల మండలంలో 259 మొత్తం 985 మంది లబ్ధిదారులకు రూ.1,47,75,000 నగదు జమవుతుందన్నారు. శనివారం ఎఎంసి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఆటో డ్రైవర్ల సేవలు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ఈ పథకానికి అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకునేందుకు హెల్ప్ డెస్క్‌లో సంప్రదించాలన్నారు.

ఆకట్టుకున్న బొమ్మల కొలువు

ప్రజాశక్తి-కడియం

దసరా నవరాత్రుల్లో భాగంగా కడియపులంక గ్రామ దేవత ముసలమ్మ అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకట్టుకుంది. తొమ్మిది మెట్లపై రకరకాల బొమ్మలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ బొమ్మల కొలువును చూసేందుకు పలువురు ఆసక్తిని కనబర్చారు.

జాతీయ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా అంబటి

ప్రజాశక్తి-నల్లజర్ల

జాతీయ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా దూబచర్లకు చెందిన శ్రీ సంఘమిత్ర విద్యాలయ డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ అంబటి శ్రీనివాసరావును నియమించామని జిల్లా చైర్మన్ డాక్టర్ ఎన్ఎస్‌విఎస్.మణికంఠ తెలిపారు. గురువారం శ్రీనివాసరావుకు అధికారికంగా ఐడితో పాటూ నియామక సర్టిఫికెట్‌ను అందించారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే తమ లక్ష్యమని మణికంఠ అన్నారు. జిల్లాలో ఎవరికైనా వినియోగదారుల హక్కులకు సంబంధించిన ఇబ్బందులు తలెత్తే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారుల హక్కుల రక్షణకు కట్టుబడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్యేంద్ర, యోగ గురువు దూబకుంట్ల రాజారావు, ఏలూరు జిల్లా బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ జయలక్ష్మి, సంఘమిత్ర విద్యాలయ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



విగ్రహాల ఏర్పాటుపై చర్చిస్తున్న ఎంఎల్ఏ సుబ్బరాజు, జిఎన్.నాయుడు

జాతీయ రహదారిపై విగ్రహాల ఏర్పాటు

ప్రజాశక్తి - యానాం

యానాం సుంకరపాలెం బైపాస్, వై.జంక్షన్ ప్రదేశాల వద్ద టిడిపి వ్యవస్థాపకుడు ఎన్‌టి.రామారావు, పుదుచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ కోన ప్రభాభాకరావు విగ్రహాల ఏర్పాటు అంశంపై రీజెన్సీ పరిశ్రమల వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జిఎన్.నాయుడు ముమ్మిడివరం ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిరాజుతో శుక్రవారం సన్నాహక ఏర్పాట్లపై చర్చించారు. ఛాంబర్ కార్యదర్శి ఈలప్రోలు విష్ణువర్ధనరావు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న అధికారులు

మహనీయులకు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్థానిక గాంధీ పార్కు బొటానికల్ గార్డెన్‌లో ఆయన విగ్రహానికి ఎస్ఆర్‌కె ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ వరుగు భాస్కర్ రెడ్డి, ఎస్‌పి వరదరాజన్, ఎస్ఐలు పునీత్‌రాజ్, శేరు నూకరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. లాల్ బహుదూర్ శాస్త్రి, పుదుచ్చేరి మాజీ శాసనసభాపతి కామిశెట్టి పరశురామ వర ప్రసాదరావు నాయుడు జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పెరుంతలైవార్ కామరాజ్ నాడర్ వర్ధంతి సందర్భంగా ఫెర్రీ రోడ్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెఎల్‌వి.ప్రసాద్, హంసాని రామ లక్ష్మణుడు, చెక్కల అరుణ్ కుమార్, పైడికొండల రాజబాబు, రాజు పాల్గొన్నారు.



డ్రెయినేజీని పరిశీలిస్తున్న కృష్ణారావు

డ్రెయినేజీల్లో చెత్తను తొలగించాలి

ప్రజాశక్తి - యానాం

దరియాలతిప్పలో ఉన్న పలు డ్రైనేజీలు ఎక్కడికి అక్కడే చెత్తతో నిండిపోయి దూర్వసన వస్తున్నాయని, తాగునీటి కాల్వలో మురికి నీరు కలుస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు దష్టికి ఆ సమస్యను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం మల్లాడి కృష్ణారావు సంబంధిత అధికారులతో కలిసి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని అధికారులకు మల్లాడి సూచించారు. ఈ కార్యక్రమంలో గిడ్ల చంద్రరావు, పెండెం సూర్య ప్రకాష్, తిరుకోటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రూ.58 లక్షలతో కెనాల్ గట్టు బలోపేతం

ప్రజాశక్తి యు కొత్తపల్లి



మరమ్మతు పనులు పరిశీలిస్తున్న తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్

పిబిసి మెయిన్ కెనాల్ గట్టు బలోపేతానికి రూ.58 లక్షలు మంజూరైనట్లు గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాయురపు హెడ్ మరమ్మత్తులు, వజ్ర కాలువ బల్ల కొట్టులు మరమ్మతులను పరిశీలించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో కొత్తపల్లి మండలం కొండవరం గ్రామ పరిధిలో పిబిసి మెయిన్ కనెల్ గట్టు బులోపేతానికి 58 లక్షలు మంజూరవడంతో ఆనందకరమైన విషమని తెలిపారు. రైతుల అభిప్రాయాలు సేకరించి పనులు ప్రారంభించడానికి ప్రణాళికను ఇరిగేషన్ అధికారులతో కలిసి రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని, తోట ప్రసాద్, మారిశెట్టి బుజ్జి, గాది కొండబాబు, పుల్లా కొండబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, గాది రాకేష్, గాది రాజా, మేడిశెట్టి మణికంఠ, కర్రి వీరబాబు, గంధం నాగేంద్ర, గుండ్ర కిషోర్, పెదపూడి బాబూరావు, రుద్రారపు నాగు, రేలంగి భద్రరావు, కందా సత్యం పాల్గొన్నారు.

లయన్స్ సాయంతో సిమెంట్ బెంచీల ఏర్పాటు

ప్రజాశక్తి-శంఖవరం



ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలు

అన్నవరం సత్యదేవ లయన్స్ క్లబ్ సహకారంతో డిగ్రీ కళాశాల బస్టాండ్ వద్ద విద్యార్థుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. అనంతరం క్లబ్ కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు డొంకాడ గిరి మాట్లాడుతూ గాంధీ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొన్నాడ సూరిబాబు, బుడ్డిగ వాసు, పర్వత జానకి రాజబాబు, తుమ్మల సత్యేంద్ర పాల్గొన్నారు.

నేడు మంత్రి నారాయణ పర్యటన

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ శనివారం ఏలేశ్వరంలో వాహన మిత్ర పథకాన్ని ప్రారంభించడానికి వస్తున్నారని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ తెలిపారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం, నాయకులు వాహనమిత్ర లబ్ధిదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు ఖాతాలో నేరుగా రూ.15 వేలు జమ అవుతాయన్నారు.

ముగిసిన దసరా వేడుకలు

ప్రజాశక్తి-శంఖవరం

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అన్నవరం సత్యదేవుని సన్నిధిలో దసరా వేడుకలు ఘనంగా ముగిశాయి. ఇఒ వీర్ల సుబ్బారావు, చైర్మన్ ఐవి.రోహిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా అర్చకులు రోజూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎస్.పైడిపాలలో గ్రామసభ

ప్రజాశక్తి-రౌతులపూడి

ఎస్.పైడిపాలలో మినర్వ సిద్ధి ఇన్‌ఫ్రాటెక్చర్ ప్రాజెక్ట్ లిమిటెడ్ నల్లరాతి క్వారీల తవ్వకాలకు దరఖాస్తు చేసుకున్న విషయమై శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆర్‌డిఒ శ్రీరమణి హాజరై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్వాహకులను కోరారు. తహశీల్దారు నరేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రైళ్ల హాల్టు కోసం నిరసన

ప్రజాశక్తి -కొవ్వూరు

గతంలో మాదిరిగా కొవ్వూరులో వివిధ రైళ్ల హాల్ట్‌లను పునరుద్ధరించాలని కోరుతూ రైల్వే పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం ముఖానికి గాంధీ చిత్రంతో ఉన్న మాస్కులు ధరించిన వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. గాంధీజీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారం రోజుల నుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలిపినా రైల్వే శాఖ స్పందించకపోవడం బాధాకరమన్నారు. 34 ఎక్స్‌ప్రెస్‌లకు హాల్ట్‌లను కొనసాగించాలన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, రమణయ్యపేట, గంగరాజు నగర్, Opp. R-4 పద్మనగర్, డో.నెం.4-10/26రు కాపురస్తులు రొక్కల వెంకటరత్నం నాయుడు గారి కుమారుడు **రొక్కల గుణతేజ** గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు యొక్క పాస్‌పోర్ట్ నెం.**U1844749,** తేది 15-11-2019 కలది నా క్లయింటు ది.08-09-2025 తేదీన కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, వలసపాకల, సింహాద్రి నగర్, డో.నెం.2-193/1రు (పాత అడ్రస్) గల ఇంటి నుండి పైన ఉదహరించిన పద్మనగర్, డో.నెం.4-10/26రు గల ఇంటికి మారుచుంటగా నా క్లయింటు యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. ఎంత వెతికినను కనిపించలేదు. కావున ఈ పాస్‌పోర్టు దొరికిన యెడల నా క్లయింటుకు గాని, ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

బి.కిషోర్ కుమార్, అడ్వకేటు
డో.నెం.1-22-11, F-5, నందిత అపార్టమెంట్స్, శ్రీరామ్ నగర్, కాకినాడ,
సెల్: 9391317415, 9154150997

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P. No. 19 of 2025

Between:
అడ్డాల రమేష్ -పిటీషనర్
మరియు
చిక్కం బాలు నాయుడు & ఇతరులు -రెస్పాండెంట్లు

పై నంబరు కేసులో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేయవలసినదిగా కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఇందు విషయమై ఎవరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల వారు **ది. 06-10-2025వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై తెలియపరచవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా తేది: 06-10-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
దాసరి శ్రీలత
అమలాపురం అడ్వకేట్, అమలాపురం
ది.02-10-25 సెల్: 9949185426

IN THE COURT OF THE DISTRICT MUSIF AT PONNERI
O.S.244/2012

Govindaraj & others ..Plaintiffs
Vs
P.G.Narayana & others ..Defendants

To,
R-4, Mr.Valluri Veerajaju Chowdri
S/o. Valluri Chinna
Sathyaraju, Mandapet Village
& Mandalam
East Godavari District
Andhra Pradesh

NOTICE

Take notice that the above petitioners/plaintiffs filed O.S.244/2012 for declaration, mandatory and permanent injunction against you, the above suit came up of hearing date 10.10.2025.You should appear in person or through counsel at 10.00A.M. before the above said court failing which the matter will be decided in your absence.

N.R.GOPAALAN
Advocate for the plaintiffs

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P. No. 21/2025

Between:
చిక్కం ఏసుబాబు -పిటీషనర్
మరియు
1. తిక్కిరెడ్డి నాగబాబు
2. చెక్కపల్లి సురేష్ -రెస్పాండెంట్లు

పై నంబరు I.P. లో పిటీషనరు 1వ నెంబర్ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేసి 2వ నెంబర్ రెస్పాండెంట్ పేర ది. 12-05-2025వ తేదీన అమలాపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంటు నెం. 4066/25 క్రయ దస్తావేజును రద్దుపరచి సదరు దస్తావేజు దాఖలా ఆస్తిని అనగా అల్లవరం మండలం ఏంట్రుకోన గ్రామపంచాయతీలోని ఆర్.ఎస్. నెం. 116/12 లో య. 0.002 సెంట్లు భూమి 1వ రెస్పాండెంటు తాలూకు క్రెడిటర్స్‌కు అందుబాటులో ఉంచమని కోరుచూ పై నెంబర్ I.P. దాఖలు చేసినారు. కావున ఈ విషయంపై ఎవరికైన ఆక్షేపణలు ఉన్న యెడల వారు **ది. 07-10-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తెలియపరచవలెను. లేని ఎడల పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మహమ్మద్ ఇక్బాల్
అమలాపురం పిటిషనర్ తరపు న్యాయవాది
ది.03-10-25 సెల్: 9848485961

అశోక జ్యూయలర్స్ ప్రారంభం

ప్రజాశక్తి-నల్లజర్ల

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ చెంతన నూతనంగా ఏర్పాటు చేసిన ఆశోక జ్యూయలర్స్ షాపు శుక్రవారం ప్రారంభమైంది. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్థానిక ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజుతో కలిసి దీన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. నాణ్యమైన ఆభరణాలను సరసమైన ధరలకు ప్రజలకు అందించాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, టిడిపి మండల అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, హజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు షేక్ మీరాసాహెబ్, నాయకులు పాల్గొన్నారు.

వెంకటరమణకు చంటిబాబు పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు సుంకర వెంకటరమణను జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు శుక్రవారం పరామర్శించారు. సుంకర వెంకటరమణ ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న చంటిబాబు ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని కుమారుడు సుంకర వీరబాబు, కోడలు ఎంపిపి సుంకర శ్రీవల్లిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని జ్యోతుల ఆకాంక్షించారు. చంటిబాబు వెంట పార్టీ నాయకులు బండారు రాజా, ఇళ్ల అప్పారావుకాపు, తోలేటి రాంప్రసాద్, బి.చిన్నా, ఎన్.బుజ్జి, ఐ.దివానం ఉన్నారు.

CHANGE OF NAME

My Old Name is CHALLAMALLA HEMANTH CHOWDARY, S/o. Challamalla Vijaya Bhaskarao and Challamalla Vijaya Bharati (before divorce of my parents).

My Changed name is **KATRAGADDA HEMANTH CHOWDARY,** S/o. Katragadda Rajendra Prasad and Katragadda Vijaya Bharati (after remarriage of my parents) and the same may be called since today onwards i.e., Since 03-10-2025.

Katragadda Hemanth Chowdary
D.No. 2-81, Katavaram,
Seethanagaram Mandal,
E.G.Dist., Cell: 8985678992

గ్రామపంచాయతీ కార్యాలయము, అనాతవరం

టెండరు ప్రకటన

రి.క. నెం.5/2025 తేది. 03-10-2025

ముమ్మిడివరం మండలం, అనాతవరం గ్రామపంచాయతీలో 01-09-2025 నుండి 31-3-2027 వరకు గల రెండు సంవత్సరముల కాలము కాంట్రాక్టు పద్ధతిపై ఈక్రింది సేవలు చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 13-10-2025 నుండి 14-10-2025 వరకు కార్యాలయ పని దినములలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతి కార్యదర్శి వారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. దాఖలు కాబడిన టెండర్లు 14-10-2025 తేది సాయంత్రం 5 గంటలకు టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. ఈ సేవలు చేయుటకు నెల ఒక్కంటికి పంచాయతి చెల్లించు మొత్తంలకు ఆసక్తి గలవారు టెండర్లు దాఖలు చేసుకోవలసిందిగా తెలియచేయడమైనది. మిగతా వివరములు ఆఫీసు పని వేళలలో అడిగి తెలుసుకొనవలెను.

వ.నెం.	పోస్టు వివరము	ధరావత్తు
1	కాంట్రాక్టు PWS టాంకు వాచర్-2	500/-

సం/- మిమ్మితి చిరంజీవి సుబ్రహ్మణ్య శాస్త్రి
సర్పంచ్
గ్రామపంచాయతి, అనాతవరం

సం/- సిహెచ్.కె.వి.సురేష్
పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, అనాతవరం

మహారాజశ్రీ XII అదనపు జిల్లా జడ్జి, పిఠాపురం వారి కోర్టులో
A.S.S.R. 7639/2023
I.A. 338/2024, I.A. 1429/2025

Between:
యర్రమిల్లి సూర్యప్రకాశరావు -అప్పిలెంటు
మరియు
దిడ్డి రమణమ్మ, W/o. లేటు సుబ్రహ్మణ్యం, వయస్సు 53 సం॥లు, R/o. డో.నెం. 2-52/ఎ, చిల్లంగి గ్రామం, కిర్లంపూడి మండలం, కాకినాడ జిల్లా. -రెస్పాండెంటు

పై నెంబరు A.S.S.R. 7639/2023, I.A. 338/2024, I.A. 1429/2025 లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ఎన్నిసార్లు సమన్లు పంపించినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు **ది. 27-10-2025న వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి దావాలో మీకు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో శ్రీ కోర్టు వారి ఎదుట తెలియపరచుకొనవలెను. లేని యెడల సదరు A.S.S.R మరియు I.A లలో మిమ్మల్ని పిలిచి ఎక్స్‌పార్టీ చేసి వాదుల పక్షముగా తీర్మానించెదరు.

J.V.S.VIJAY KUMAR, Advocate
Kakinada, Cell: 9059994444

మహారాజశ్రీ సీనియర్ సివిల జడ్జి, రామచంద్రపురం వారి కోర్టులో
I.P. 12/2022

Between:
బలభద్రుని వీర వెంకట నాగ హనుమ సుబ్రహ్మణ్య అకిలేష్ -పిటీషనర్
మరియు
1. కొప్పనపూడి రాంబాబు, S/o. ఆచార్యులు, R/o. డో.నెం. 8-95, పాత కాలువ గట్టు, అర్తమూరు, మండపేట మండలం *-5వ రెస్పాండెంటు*
2. తేజ ప్రవీణ్, S/o. కుమార్, R/o. డో.నెం. 1-11, అంగర గ్రామం, కపిలేశ్వరపురం మండలం *-13వ రెస్పాండెంటు*
3. ముత్యం విజయ, W/o. వెంకటేశ్వరరావు, R/o. డో.నెం. 33-33, తర్వాణీపేట, మండపేట *-24వ రెస్పాండెంటు*
4. మర్రి జానకి, W/o. రామారావు, R/o. డో.నెం. 4-44, హెరిటేజ్ ఫ్రిష్ వద్ద, మండపేట *-27వ రెస్పాండెంటు*

పై నెంబరు దావా I.P. 12/2022 లో రెస్పాండెంట్లు అయిన మీరు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది. 10-10-2025న వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీకు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో శ్రీ కోర్టు వారి ఎదుట తెలియపరచుకొనవలెను. లేని ఎడల సదరు I.P. 12/2022 లో మిమ్మల్ని పిలిచి ఎక్స్‌పార్టీ చేసి వాదుల పక్షమున తీర్మానించెదరు.

J.V.S.VIJAY KUMAR, Advocate
Kakinada, Cell: 9059994444

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
G.O.P. 64/2024

Between:
గాడిదల చెల్లారావు -పిటీషనర్
మరియు
1. గాడిదల (కాకర్ల) వాణీ పరిమల, W/o. గాడిదల చెల్లారావు, వయస్సు 40 సం॥లు, C/o. కాకర్ల శివశంకరరావు, డో.నెం. 70-1-28/2, 3వ ఫ్లోర్, అల్లూరి సీతారామరాజు బొమ్మ దగ్గర, నాగమల్లి తోట జంక్షన్, కాకినాడ.
2. గాడిదల అన్విితి, D/o. చెల్లారావు, వయస్సు 17 సం॥లు, R/o. డో.నెం. 70-1-28/2, 3వ ఫ్లోర్, అల్లూరి సీతారామరాజు బొమ్మ దగ్గర, నాగమల్లి తోట జంక్షన్, కాకినాడ.
3. గాడిదల చతూర్ సిద్ధిద్, S/o. చెల్లారావు, వయస్సు 12 సం॥లు, R/o. డో.నెం. 70-1-28/2, 3వ ఫ్లోర్, అల్లూరి సీతారామరాజు బొమ్మ దగ్గర, నాగమల్లి తోట జంక్షన్, కాకినాడ. -రెస్పాండెంట్లు

పై నెంబరు దావా G.O.P. 64/2024 లో 2, 3 రెస్పాండెంట్లు మైనర్లు అయినందున 1వ రెస్పాండెంటును 2, 3 వార్ల తరపు గార్డియన్‌గా చూపించడం అయినది. పై నెంబరు దావాలో 1వ రెస్పాండెంటు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు హాజరు నిమిత్తం **ది. 14-10-2025వ తేదీన** కోర్టు వారి ఎదుట హాజరు అయి దావాలో మీకు ఆక్షేపణలు ఉన్నచో పై కోర్టు వారి ఎదుట తెలియపరచుకొన వలెను. లేనిచో సదరు G.O.P. లో మిమ్మల్ని పిలిచి ఎక్స్‌పార్టీ చేసి వాది పక్షముగా తీర్మానించెదరు.

J.V.S.VIJAY KUMAR, Advocate
Kakinada, Cell: 9059994444

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట 33/11 కెవి సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఇఇ ఎపిఎస్‌డిఎస్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సామర్లకోట సబ్ స్టేషన్ పరిధిలో బ్రౌన్‌పేట, ఓల్డ్ ఎంఆర్‌ఒ ఆఫీసు, కుమ్మర వీధి, గణేశ్ కాలనీ, సీతారామ్ కాలనీ, బండ్ల మార్కెట్, వీరరాఘవపురం, తెలుకుల పుంత, పెన్షన్ లైన్, ప్రభుత్వ ఆసుపత్రి రోడ్, మఠం సెంటర్, గోలివారి వీధి, మెహర్ కాంప్లెక్స్, ఇస్మాయిల్ నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, పెద్దాపురం వాటర్ వర్క్స్, సామర్లకోట వాటర్ వర్క్స్, భీమేశ్వర స్వామి ఆలయం, టిడ్కో అపార్ట్మెంట్స్, శంకర్ లేఔట్, కోదండరాంపురం తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు.

In the Court of the Civil Judge (Senior Division) at Tadepalligudem
I.A. No. 1180/2025
I.A. No. 577/2024
O.S. No. 32/2024

Between:
Thalala Ganga Raju ***...Petitioner/ Plaintiff***
AND
Ch.Ajay Kumar and another ***...Respondents/ Defendants***

R-2: Kondapaneni Aravinda Kumar, S/o. Appa Rao, aged 30 years, Nabhipeta Village, Nallajerla Mandal, East Godavari District (Old West Godavari District)

పై నంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన మీరు కోర్టు ద్వారా సమన్లు/ నోటీసు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా తప్పించుకుంటున్నారు. కావున **ది. 10-10-2025వ సం॥ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల సదరు పిటిషన్ మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

కోడూరి ఆంజనేయులు
తాడేపల్లిగూడెం **వి.ఆర్.వి.ప్రసాద్**
ది.04-10-25 అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపాల్ సివిలు జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.A. No.87/2024, E.P. NO.41/2024 in O.S.No.66/2018

Between:
E.S.S.Ch.V. Prasad & others ...Petitioners
and
D.Krishna & others ...Respondents

To:
R2: Duggada Naga Ratnam, W/o. Late Krishna, 53 years, House wife, D.No.3-5-12, Brownpeta, Samalkota, Samalkota Mandal.
R3: Duggada Ramesh, S/o. Late Krishna, 36 years, House wife, D.No.3-5-12, Brownpeta, Samalkota, Samalkota Mandal.
R4: Duggada Dhanalakshmi, D/o. Late Krishna, 34 years, House wife, D.No.3-5-12, Brownpeta, Samalkota, Samalkota Mandal.
R5: Duggada Nagaraju @ Nagarajuna, S/o. Late Krishna, 32 years, House wife, D.No.3-5-12, Brownpeta, Samalkota, Samalkota Mandal.

పై నెంబరు పిటిషన్‌ను పిటిషనర్లు తమను చనిపోయిన ప్రసాదు వారసులుగా గుర్తించి పిటిషనులో చేర్చమని కోరుచూ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషనులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అందుకొనక త్రిప్పి వేయుట వలన శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటషను ది.**17-10-2025** తేదీకి మీ హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున పై తేదీనాడు పై కోర్టువారి ఎదుట ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని అభ్యంతరములు యున్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల సదరు పిటిషను మీ పరోక్షములో నిర్ణయించబడునని గ్రహించగలరు.

(శ్రీ కోర్టువారి అనుమతితో)
K.V.V.Chalapathi
Advocate, D.No.5-161/2,5,
Opp. Sivalayam, Rameswaram
కాకినాడ Pedapudi Mandal, Kakinada
ది.20-09-2025 District Cell: 9848260426

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం. 1911/2021
ఎ.యస్.యస్.ఆర్.నెం. 7824/2021

పార్టీలు:
బాణాల రాధ (డైడ్) మరియు వగైరాలు ***...పిటీషనర్లు***
మరియు
కేతినీడి అనిల్ కుమార్ వగైరాలు ***...రెస్పాండెంట్లు***

2. మొండి విజయకుమారి, (భర్త) చిన్నారావు, హిందువు, వయస్సు 49 సం॥లు, డోరు నెం. 8-1-396/ఏ/2-యఫ్/1, 4వ అడ్డవీధి, షేక్పేట్ దర్గా, ద్వారకానగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
4. మహమ్మద్ అమ్మీరున్నీసా, (భర్త) (లేటు) మహమ్మద్ హబీబుల్లా, ముస్లిం, వయస్సు 41 సం॥లు, డోరు నెం.40-1-8, మంగళవారపు పేట, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
5. మహమ్మద్ రహ్మతున్నీసా, (తండ్రి) (లేటు) మహమ్మద్ హబీబుల్లా, ముస్లిం, వయస్సు 17 సం॥లు, డోరు నెం. 40-1-8, మంగళవారపు పేట, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.
6. మహమ్మద్ హాసన్ మహమ్మద్, (తండ్రి) (లేటు) మహమ్మద్ హబీబుల్లా, ముస్లిం, వయస్సు 15 సం॥లు, డోరు నెం. 40-1-8, మంగళవారపు పేట, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
(రెస్పాండెంట్లు 5 మరియు 6 లు మైనర్లు అయినందున వారి తరపున వారి గార్డియన్ మరియు తల్లి అయిన మహమ్మద్ అమ్మీరున్నీసా)
...రెస్పాండెంటులు

పై పిటీషనర్లు పై అప్పీలు దాఖలు చేయుటలో జరిగిన జాప్యమును క్షమించమని దాఖలు చేసిన పై పిటిషను మీ హాజరుకు గాను పై కోర్టులో ది.16-10-2025వ తేదీకు వాయిదా అయి వున్నది. కావున మీరు స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట **ది.16-10-2025వ తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై పిటీషను పిటీషనర్ల తరపున నిర్ధారింపబడును.

యమ్.ఆర్. సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్,
30.86-11-11/1, వాడ్రేవునగర్,
రాజమహేంద్రవరం, తిలక్ రోడ్డు,
ది.03-10-2025 రాజమహేంద్రవరం